
# మహా మనిషి

వసుంధర



**దేశంలో వివిధ రంగాల్లో** అవినీతి నెలకొని ఉన్నది. వివిధ ప్రాంతాల అవినీతి ఏయే విధంగా జరుగుతున్నదీ గమనించి, సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించ

దానికి ప్రభుత్వం ఒక సంస్థను నెల కొల్పి వివిధ రాష్ట్రాల్లో దానికి బ్రాంచి ఆఫీసు లేర్పాటు చేసింది. అలాంటి బ్రాంచి ఆఫీసు ఒకటి విజయవాడ పట్టణ పొలిమేరల్లోనూ వచ్చింది.

సంస్థ డైరెక్టరు సుందర్రావు. ఆయన కింద ఎనమండుగురు ఆఫీసర్లూ, పాతిక మంది గుమస్తాలూ, ముప్పయిమంది చప్రాసీలూ ఉన్నారు. ఆఫీసు నానుకునే ఉన్న కాలనీలో వారందరికీ క్వార్టర్సు న్నాయి.

కాలనీ మధ్యలో ఉద్యోగులందరి వినోదంకోసం ఒక అందమైన పెద్ద పార్కు. పార్కు మధ్యలో చిన్నక్లబ్బు బిల్డింగు ఉన్నాయి కాలనీ వాస్తవ్యులు రోజూ సాయంత్రాలు కాసేపు క్లబ్బు లోనో, పార్కులోనో కాలం గడుపు తూంటారు.

ఈ కాలనీ అంటే ఊళ్ళో చాలా మందికి భయం. ఎందుకంటే ఎక్కడైనా అవినీతి బాహాటంగానే జరిగిపోతు న్నది. అదిచూసి బాధపడే వాళ్ళేకానీ ఫిర్యాదు చేసేవాళ్ళు లేకపోవడంవల్ల అవి నీతిపరులకు ఇబ్బంది ఉండడంలేదు, కానీ ఈ కాలనీ సిబ్బంది అవినీతికి పరి ష్కారం కనుగొనడానికి వెలసింది.

ఊళ్ళోనివారి భయాన్ని సుందర్రావు బాగా ఉపయోగించుకునేవాడు. అతడు రెండేసి నెలలకొకసారి తన కాలనీ క్లబ్బుచేత ఏదో ప్రదర్శన ఇప్పించి టిక్కెట్లకు ఎక్కువ ధరపెట్టి ఊళ్ళో అమ్మించేవాడు. ఏడాదికొకసారి సావనీర్ వేయించి అడ్వర్టయిజ్‌మెంట్లు సంపాదించేవాడు. ఈ విధంగా ఆ కాలనీ క్లబ్బుకి బోలెడు ఆదాయం వచ్చిన ఆదాయంలో సగానికి సగం ఖర్చులపేరిట పోయేది. ఆ ఖర్చుల్లో సుందర్రావుకూ-క్లబ్బు సెక్రటరీకి చెరి సగం వాటా ఉన్నదని కొందరనుకునే వారు. అనుకునే వారేకానీ, అనే వారు లేకపోవడంవల్ల ఏటా కాలనీక్లబ్బుసెక్ర టరీ పదవికి చాలా పెద్దపోటీ ఉంటుంది. అయితే ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా నాయకుడి నెన్నుకోవడమే ప్రజాస్వామ్య విధానంగా భావించే దేశం మనది.అందు వల్ల సుందర్రావు క్లబ్ సెక్రటరీని తానే ఎన్నుకునేవాడు. పోటీఅతడిని మెప్పించ డంలోనే ఉండేది. సుందర్రావు కూడా కేవలం ఎన్నికలముందు ఎవరు తనను ఎక్కువతృప్తిపరిచారు అన్న పాయింటు మీదకాక ఎన్నికల తర్వాత ఎవరు తనని ఎక్కువగా తృప్తిపరచగలరు అన్న పాయింట్ ఆలోచించి సెక్రటరీని ఎన్ను కునేవాడు, ఆ విధంగా ముఖ్యమయిన పోటీ ఎక్కువగా కృష్ణమూర్తి, వీర్రా జులమధ్య జరుగుతూండేది. వీళ్ళిద్దరిలో ఎవరికివ్వాలో తేల్చడం కష్టమయినపుడు మాత్రం ఎప్పుడయినా మూడో మనిషికి అవకాశం వస్తూండేది. సాధారణంగా మూడోమనిషిని అవసరపడి ఎన్నుకోవ డమే తప్ప—పోటీలో మాత్రం వీరిద్దరే ఉండేవారు.

కానీ ఆ సంస్థ నెలకొన్న ఆరేళ్ళ అనంతరం తొలిసారిగా వారిరువురి మధ్య మూడో మనిషి వచ్చాడు. అతడి పేరు వేణుగోపాలం.

వేణుగోపాలమంటే సుందర్రావుకి సదభిప్రాయంలేదు. కానీ ఎలాగో అలా

అతడు ఆ సంవత్సరం క్లబ్బు సెక్రటరీ కావాలనుకున్నాడు. ఎందుకంటే అతడి చెల్లెలిపెళ్ళి ఆ సంవత్సరమే చేయవలసి ఉన్నది.

వేణుగోపాలం రంగంలో దిగినందుకు సుందర్రావు విసుక్కుని "ఇది చాలా కష్టమయిన పని. ఇలాంటిది నీ వల్ల కాదు. వాళ్ళిద్దరూ సమర్థులు. అనవసరంగా పోటీలో దిగకు. నీ సి. ఆర్ పాడవుతుంది" అని హెచ్చరించాడు.

"మీ ఆశీర్వాదం లేనిదే నేను పోటీకి రాను. మీ ఆశీర్వాదంకోసం ఎదురు చూస్తాను" అన్నాడు వేణుగోపాలం. అతడు తిన్నగావెళ్ళి సుందర్రావు భార్యను ఆశ్రయించి క్లబ్ సెక్రటరీ అయితే తానేమి చేస్తాడో చెప్పి ఆమెలో ఆశలు రేపాడు. ఆ ఆశలే ఆమె వేణుగోపాలాన్ని ఆశీర్వదించమని భర్తకు సిఫారసు చేసింది. కానీ సుందర్రావామెతో "ఈ విషయంలో నువ్వుకలగ జేసుకోకు. నీకేమీ తెలియదు" అని చెప్పేసాడు.

ఇలా వుండగా విజయవాడకు టీ వీ వచ్చింది. ఇదిఅవకాశంగాతీసుకునికృష్ణమూర్తి, వీర్రాజు కాలనీక్లబ్బుకికలర్ టీవీ కొంటామని వాగ్దానాలు చేశారు

ఆ సమయంలో సుందర్రావు క్లబ్బు మీటింగు ఒకటి పెట్టి- మన క్లబ్బుకు కలర్ టీవీ అవసరం ఉన్నది. కానీ అది క్లబ్బు బిల్డింగ్‌లో ఉంచడానికి స్థలం చాలదు. చూడ్డానికి ఎంతో మంది జనం పట్టరు. అదీకాక బిల్డింగు చిన్నది. అందులోనే క్యారమ్సు, టెన్నిస్ సదుపాయాలున్నాయి. కాబట్టి ఈ సమస్యకు చక్కని పరిష్కార మార్గం సూచించిన వారిని మనం సెక్రటరీగా ఎన్నుకుందాం" అన్నాడు.

కృష్ణమూర్తి వెంటనే లేచి నిలబడి "ప్రస్తుతం సెక్రటరీగా నేను ఎన్నో సాధించాను. వచ్చే సంవత్సరానికి నన్నే ఎన్నుకుంటే మన కలర్ టీ.వీ కోసం ప్రత్యేకంగా ఓ షెడ్డు వేయిస్తాను" అన్నాడు.

"షెడ్డువేయిస్తే పార్కు అందం చెడిపోతుంది" అన్నాడు సుందర్రావు.


వీర్రాజు వెంటనే "టీ వీని క్లబ్బు కిటికీలో ఉంచే ఏర్పాటు చేయిస్తాను. క్లబ్బు బిల్డింగ్ బయట కుర్చీలు వేసుకుని టీవీ చూడొచ్చు" అన్నాడు.

"టీవీ నసలు క్లబ్బు బిల్డింగ్‌లో ఉంచడమెందుకు? హాయిగా ఆరుబయట ఎత్తయిన ప్రదేశంలో ఏర్పాటు చేయ వచ్చుగదా" అన్నాడు సుందర్రావు.

"ఆరుబయట టీవీ ఉంటే దొంగతనం జరిగే ప్రమాదం ఉన్నది" అన్నాడు వీర్రాజు.

"మన కాలనీలో దొంగతనమా? ఎవరికైనా ఎన్ని గుండెలుండాలి!" అన్నాడు సుందర్రావు సవాలుచేస్తున్నట్లు.

ఇదివిని అందరూ ఏమనాలో తోచక ముఖముఖాలు చూసుకున్నారు. ఇటీవల కాలనీలో దొంగతనాలు బాగా ఎక్కువయ్యాయి. దొడ్లో ఆరవేసిన బట్టలు, గుమ్మం ముందు పెట్టుకున్న సైకిళ్ళు, ఇంట్లోంచి ట్రాన్సిస్టర్లు ఇలాచాలా మందికి చాలాపోయాయి. ఈ విధమైన దొంగతనాలు కాలనీలో రెండేళ్ళ నుంచే ప్రారంభమయ్యాయి. సరిగ్గా రెండేళ్ళ క్రితమే కాలనీకి ఓ సెక్యూరిటీ ఆఫీసర్



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో రెండవ బహుమతి పొందిన కార్టూన్

వచ్చాడు.

దొంగ మనలోనే ఉన్నాడని చాలా మంది అన్నారు. సెక్యూరిటీ ఆఫీసరు మీద చాలామందికి అనుమానాలున్నాయి. సెక్యూరిటీ పేరు చెప్పి అటు ఆఫీసులోనూ, ఇటు క్వార్టర్సులోనూ చాలా వరకూ ఆనుపానులు తెలుసుకున్న అతడి కింద ముగ్గురు చిన్న ఉద్యోగులున్నారు. వాళ్ళే ఈ పనులన్నీ చేయిస్తున్నారని చాలామంది అనుమానించారు. కొందరీ అనుమానాలను సుందర్రావుదాకా చేరవేశారు.

సుందర్రావు మండిపడి "దొంగ మనలోనే ఉంటే ఇంటిదొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు. సెక్యూరిటీ ఆఫీసరేం చేస్తాడు? ఇలాంటి మాటలు నాకు చెప్పొద్దు. చేతనైతే మీతో మీరు వంతులుగా కాపలాకాసి దొంగనుపట్టండి మనలో మనవాళ్ళు చేసినప్పుడు దాన్ని దొంగతనం అనకూడదు దాని గురించి ప్రచారం చేయకూడదు. మనది అవినీతిని అరికట్టడానికి వెలసిన సంస్థ. మనలోనే దొంగలున్నారని ప్రచారమయిందంటే బయటవాళ్ళకు మనమీద గౌరవం తగ్గిపోయి, మనమంటే భయం పోయి మన క్లబ్బుకింకెవ్వరూ చందాలివ్వరు" అన్నాడు.

కానీ దొంగతనాలు ఆపడానికి సెక్యూరిటీ ఆఫీసరేం చేయలేదా? అతడిక్కడ ఎందుకున్నట్లు?" అన్నాడో ధైర్యవంతుడు సుందర్రావుతో.

"అతడిక్కడ ఇంటింటికీ కాపలా కాయలేడు. ఎవరివస్తువును వాళ్ళు జాగ్రత్తగా చూసుకోవాలి. డబ్బులసంచిని రోడ్డుపక్కన దాచుకుని మర్నాడు వెళ్ళి తెచ్చుకునేందుకిది అశోకుడి కాలంకాదు. నా మటుకు నేను ఎంతో జాగ్రత్తయినవాడిని. నా ఇంట్లో ఇంతవరకూ ఒక్క దొంగతనంకూడా జరగందే!" అన్నాడు సుందర్రావు.

"నువ్వు డైరెక్టరువి కదా" అని అనుకున్నారేకానీ ముఖంమీద ఆమాట

అనే ధైర్యం మామూలు విధంగానే ఎవ్వరికీ లేకపోయింది.

"పార్కులో ఒక ఎత్తయిన వేదిక నిర్మించి, దానిమీద టి వీ ఉంచి ప్రతి రోజూ కార్యక్రమాలు అయిపోగానే షట్టర్స్ వేసేసి ఓ బలమయిన తాళం వేద్దాం. టి వీ సున్నితమయిన వస్తువు. దాని తాళం బద్దలకొట్టాలంటే టి వీ పాడవుతుంది. అందుకని తాళం వేసిన జోలికి ఎవరూ వెళ్ళరు. ఇప్పుడు మార్కెట్లోకి కొత్తగా వస్తున్న శతతాల్ తాళం మన సమస్యలన్నింటికీ పరిష్కారమార్గం" అన్నాడు సుందర్రావు.

ఆరు బయట టివీని పెట్టి షట్టర్స్‌కి తాళం వేయాలన్న ఆలోచన అందరికీ హాస్యాస్పదంగా అనిపించింది. ఇద్దరు ముగ్గురులేచి సుందర్రావు సరదాకి అలా గనుంటాడని వ్యాఖ్యానించబోయి అతని చేత తిట్లు తిన్నాడు.

"ఇలాగైతే కొన్న టీవీ పోవడం తథ్యం. అంతకంటే కొనకపోవడమే మంచిది." అని అందరూ మనసులో అనుకున్నారు. దీనికి పరిష్కారమేమిటా అని కృష్ణమూర్తి, వీర్రాజులు ఆలోచనల్లో పడ్డారు.

వేణుగోపాలంమాత్రం సుందర్రావుకి తెలియకుండా అతడి భార్యను కలుసుకుని "అమ్మా! ఇప్పుడు మీరు సాయపడితే కృష్ణమూర్తి, వీర్రాజులనుకాదని నేను క్లబ్బు సెక్రటరీని కాగలను. ఎటొచ్చీ మీరు నాకు కాస్త అయ్యగారి అంతర్యం చెప్పాలి" అంటూ ఆరోజు జరిగినదంతా చెప్పాడామెకు.


సుందర్రావు భార్య నవ్వి "అయ్యగారికి కలర్ టీవీ కావాలి. మన సెక్యూరిటీ ఆఫీసర్ చాలా గట్టివాడు. పోయిన టీవీని దుకాణంలో ఇచ్చి మరో కొత్త టివిని ఇంటికి తేగలడు" అన్నది.

ఆమె అంత బాహాటంగా అసలు విషయం చెప్పినందుకు వేణుగోపాలం ఆశ్చర్యపడలేదు. బాహాటంగా నేరాలుచేసే వారే అధికారంలో కొనసాగగలరు.నాయకులుగా చెలామణీకాగలరు. సెక్యూరిటీ ఆఫీసర్‌కూ, సుందర్రావుకు లాలూచీ ఉన్నదని అందరూ ఊహించగలరు. ఎందుకంటే సుందర్రావు దొంగతనం గురించిన ఫిర్యాదులు విన్నప్పుడు అసలు దొంగతనం గురించి ఏమీ ఆశ్చర్యపడకుండా ఫిర్యాదుచేసినవారిమీద మండిపడి సెక్యూరిటీ ఆఫీసర్‌ను సమర్థించాడు.

"టీవీ పోవడం అయ్యగారికి ఇష్టమని నాకూ తెలుసునమ్మా కానీ దానికి తాళంకూడా ఎందుకు? అది విని అంతా నవ్వుతున్నారు" అన్నాడు వేణుగోపాలం.

"నవ్వితే ఏం చెయ్యగలం? మాకు టీవీతెచ్చే సెక్యూరిటీ ఆఫీసరుకామాత్రం సాయం చేయకపోతే ఎలా? ఆ తాళం ఖరీదు మూడు వందలకు తక్కువ ఉండదు. అలాంటి గొకటి తనకు కావా, అని సెక్యూరిటీ ఆఫీసరు మనసుపడుతున్నాట్టా" అన్నది సుందర్రావు భార్య.

అసలు విషయం వేణుగోపాలాని కర్థమైపోయింది. అతడు సుందర్రావును కలుసుకుని "అయ్యా! ఈ సంవత్సరం మీకు వీలైనంత త్వరలో ఒక కలర్ టి.వి. కొని రహస్యంగా బహుకరించా




క్యాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో **మూడవ** బహుమతి పొందిన కార్టూన్

లన్న కోరిక నాకున్నది. క్లబ్బు సెక్రటరీని కావాలన్న నా కోరిక తీరక ఏ పనిమీదా మనసు లగ్నం చేయలేక పోతున్నాను" అన్నాడు.

సుందర్రావు అతడివంక ప్రసన్నంగానే చూసి "ఒకసారి సెక్యూరిటీ ఆఫీసర్ని కూడా ఈ విషయం కలుసుకుని మాట్లాడు. ఆరుబయట టి.వి. పోతుందంటే తనకు అవమానమని అతడంటున్నాడు" అన్నాడు.

"నేను అతడికొక శతతాళను బహుమతిగా ఇచ్చాను. అది తీసుకుని అతడు-బయట టి.వి. ఉంచితే నా బాధ్యత పెరుగుతుంది. విషయం డైరెక్టరుగారికి చెప్పు-అన్నాడు"

సుందర్రావు సంతృప్తిగా తలాడించి "సరే నువ్వు వెళ్ళు!" అన్నాడు

తర్వాత ఆ రోజే ఆఫీసులో క్లబ్బుసమావేశం ఏర్పాటుచేసి "ప్రజాభిప్రాయానికి నేనెప్పుడూ విలువనిస్తాను.మీ అందరిలో అధిక సంఖ్యాకులు కోరినవిధంగా టి.వి ఏర్పాట్లు చేస్తానని నాకు చెప్పిన వేణుగోపాలం ఈ సంవత్సరం క్లబ్బుకి సెక్రటరీగా ఉంటాడు" అని చెప్పాడు.

ఇది విని అందరూ సంతోషించడమేకాక చప్పట్లు కూడా కొట్టారు.

క్లబ్బు సెక్రటరీ అయినాక వేణుగోపాలం కాలనీ సంక్షేమ సంస్థ అన్న మరో సంస్థను నెలకొల్పి కాలనీలో దొంగతనాలను ఆపడానికి జయప్రదంగా కొన్ని చర్యలు తీసుకోగలిగాడు. కాలనీలో దొంగతనాలు ఆగిపోవడం అతడికి మంచి పేరు తెచ్చింది.

"దొంగతనాలాపాలంటే దొంగక్కా-వలసిందేమిటో తెలుసుకుని ముందుగానే అతడి అవసరం తీర్చాలి" అన్న ఓ కొత్త నీతి సూత్రం తెలుసుకున్న వేణుగోపాలం ఆ అవినీతి నిరోధక సంస్థ కాలన్నీ క్లబ్బుకు సెక్రటరీ పోటీల్లో కి మూడో మనిషే కాదు-రెండో మనిషిని కూడా మరెన్నడూ రానీలేదని వేరే చెప్పనవసరం లేదు. ■